ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 34 ]
Total No. of Questions : 34 ]

[ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4
[ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 02-L (OS)**
**Code No. : 02-L (OS)**

**ಶಿಕ್ಷಣ – I**
**EDUCATION – I**

# ಶಿಕ್ಷಣದ ಪರಿಕಲ್ಪನಾತ್ಮಕ ಆಧಾರಗಳು
# CONCEPTUAL BASIS OF EDUCATION

(ತೆಲುಗು ಭಾಷಾಂತರ)
( Telugu Versions )

**(ಹಳೆ ಪಠ್ಯವಸ್ತು)**
**( Old Syllabus )**

ದಿನಾಂಕ : 29. 06. 2015 ]
Date : 29. 06. 2015 ]

ಸಮಯ : ಬೆಳಿಗ್ಗೆ 10.00 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1.00 ರವರೆಗೆ ]
Time : 10.00 A.M. to 1.00 P.M. ]

[ ಪರಮಾವಧಿ ಅಂಕಗಳು : 100
[ Max. Marks : 100

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*
*Register Number of the Candidate*

**భాగము - A**

I. ఈ కిందివాటిలో ఏవేని నాలుగు ప్రశ్నలకు జవాబులు రాయండి. ప్రతి జవాబు 3 పుటలకు మించరాదు. ప్రతి ప్రశ్నకు గల ఉపప్రశ్నలు (a) మరియు (b) లకు తప్పకుండా జవాబు రాయాలి. ప్రతి ప్రశ్నకు పది మార్కులు : 4 × 10 = 40

1. a) విద్య యొక్క వ్యక్తిగత లక్ష్యం మరియు సామాజిక లక్ష్యంలను వివరించండి. 6

   b) నియత మరియు అనియ విద్య యొక్క అర్థాన్ని వివరించండి. 4

2. a) విద్య యొక్క తత్వశాస్త్రిం యొక్క వ్యాప్తి మరియు కార్యాలను రాయండి. 6

   b) భాషా మరియు గణితం యొక్క సూత్రాలకు అనుగుణంగా తత్వజ్ఞాన ఆధారాలను వివరించండి. 4

3. a) చర్చా పద్ధతి అనగానేమి ? చర్చ యొక్క ఏవేని రెండు గుణలక్షణాలు మరియు మూడు విధాల చర్చలను వివరించండి. 6

   b) పాఠశాలలయందు సామాజీకరణ ప్రక్రియ సమయంలో కనబడు నాలుగు కార్యాలు ఏవి ? 4

4. a) విలువల నిర్మాణంలో తరగతి మరియు సహచరుల గుంపు యొక్క పాత్రను వివరించండి. 6

b) మౌలిక విద్య బోధనలో టోకన్ టాస్క్ విధానాలు మరియు ఉదాహరణల పాత్రను క్లుప్తంగా వివరించండి. 4

5. a) కుటుంబం యొక్క విద్యాకార్యాలను విశదీకరించండి. 6

b) పాఠశాలలయందు పోషక-అధ్యాపక సంఘం యొక్క పాత్ర ఏమిటి ? 4

6. a) ప్రస్తుత విద్యా విధానంలో డా॥ రాధాకృష్ణగారిచే సూచింపబడిన విద్యా లక్ష్యాలు సమంజసతను చర్చించండి. 6

b) ఆధునీకరణ యొక్క సమస్యలను ఎదుర్కోవడంలో విద్య ఏవిధంగా సహాయపడునో విశదీకరించండి. 4

7. a) "హక్కులు మరియు బాధ్యతలు ఒకే నాణెం యొక్క రెండు ముఖాలు". ఎట్లు ? చర్చించండి. 6

b) ప్రస్తుత విద్యా విధానంలో త్రిభాషా మరియు ద్విభాషా సూత్రాల స్థానాన్ని క్లుప్తంగా వివరించండి. 4

## భాగము - B

II. ఈ కిందివాటిలో ఏవైనా ఏడు ప్రశ్నలకు జవాబులు రాయండి. ప్రతి జవాబు ఒక పుటకన్నా మించరాదు. ప్రతి ప్రశ్నకు ఐదు మార్కులు : $7 \times 5 = 35$

8. విద్య యొక్క లక్ష్యాలను గుర్తించడంలో రాజకీయ తత్వశాస్త్రం యొక్క పాత్రను ఏవేని రెండు ఉదాహరణలద్వారా వివరించండి.

9. ప్రస్తుత విద్యా విధానంలో మొదలియార్ కమిషను మరియు హంటర్ కమిషను చేసిన సిఫార్సులు ఎంతమేరకు ప్రతిఫలించాయి ?

10. అధ్యాపకుడు మరియు వేదాంతాల నడుమ విడదీయలేని సంబంధం ఉందని విశ్లేషించండి.

11. సామాజిక మార్పు అనగానేమి ? సమాజిక మార్పుపై పారిశ్రామికీకరణం మరియు సాంస్కృతిక మేళవింపుల ప్రభావం ఏమిటి ?

12. అధ్యాపక విద్య మౌల్యాధారితంగా ఎందుకు ఉంటాలి ?

13. శిశువులో సర్వతోముఖాభివృద్ధిని కలుగచేయుటకు పాఠశాల నిర్వహించాల్సిన కార్యాలు ఏమిటి ?

14. ఫ్రోబెల్‌గారు స్థాపించిన 'కిండర్‌గార్టెన్' గురించి వివరించండి.

15. రాజ్యాంగంలో పొందుపరచినట్లు విద్యకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వం యొక్క కార్యాలను వివరించండి.

16. రాజ్యాంగంలో సమన్వయపరచిన సాధారణ విలువలు ఏవి ? వాటిలో ఏవేని రెండింటిని వివరించండి.

17. 'ఉపాధ్యాయ విద్యను శక్తివంతంగా చేయాలి'. ఈ దిశలో NCTE యొక్క పాత్రను చర్చించండి.

## భాగము - C

III. ఈ కిందివాటిలో ఏవేనా ఐదు ప్రశ్నలకు జవాబులు రాయండి. ప్రతి ప్రశ్నకు మూడు మార్కులు : $5 \times 3 = 15$

18. వేద కాలపు విద్యా లక్ష్యాలను వశదీకరించండి.

19. విద్య యొక్క స్వభావమును గూర్చి రాయండి.

20. సముదాయిక సామరస్య సాధనకై పాఠశాలలు మరియు కాలేజీలు చేపట్టవలసిన కార్యక్రమాలేమిటి ?

21. వినియోగదారులకు సంబంధించి కేంద్ర వినియోగదారుల సంక్షేమ కమిటిచే ప్రకటింపబడిన ఆరు ప్రకటనలను వివరించండి.

22. శిశువు యొక్క సామాజిక ప్రదర్శన పాత్రలో ఇరుగు పొరుగుతనపు పాత్రను వివరించండి.

23. పెడాలజి యొక్క స్వీయ-పరిశీలన పద్ధతికి క్లుప్తంగా ఏవేని రెండు ఉదాహరణలు రాయండి.

24. 'ఆపరేషన్ నల్లబల్ల' పథకం ప్రవేశపెట్టుటకు ప్రభుత్వం పరిగణించిన ప్రముఖ అంశాలేవి ?

## భాగము - D

IV. ఈ కింది ప్రశ్నలన్నింటిని ఒకటి రెండు వాక్యాలతో జవాబు రాయండి. ప్రతి ప్రశ్నకు ఒక్క మార్కు : 10 × 1 = 10

25. 'విద్య ఆరోగ్యకర మనస్సును ఆరోగ్యకర దేహంలో సృజిస్తుంది'. అని అనిన వారెవరు ?

26. మక్తాబ్స్ మరియు మదరసాలలో విద్య యొక్క ఎటువంటి దశలను అందిస్తారు ?

27. మెటాఫిజిక్స్ అనగానేమి ?

28. సామాజిక మార్పులో 'క్యుములేటివ్' మరియు 'రెగ్రెసివ్' విధానాల మధ్య ఏదేని ఒక తేడాను రాయండి.

29. 'సాహిత్యం' మరియు 'సంగీతం' అనునవి ఎటువంటి మౌలిక విలువలు ?

30. 'కబ్స్' మరియు 'బుల్‌బుల్' సామాజిక సంస్థల ముఖ్య లక్ష్యాలేమిటి ?

31. 'ఎమిల' పుస్తక రచయిత ఎవరు ?

32. గాంధీజిగారి దృష్టిలో స్వయం-క్రమశిక్షణ అంటె ఏమిటి ?

33. రాష్ట్రీయ ప్రాముఖ్యతగల సంస్థలకు ఆర్థిక సాయం ఎవరు అందిస్తారు ?

34. బాలికలకు సంబంధించిన ప్రకరణము ( Article ) దేనిని తెల్పును ?